


# నవభూమి
# వరంగల్
అనుబంధం

19 మార్చి ,2025 బుధవారం పేజిలు:7

www.epaper.navabhoomi.in


## అసెంబ్లీలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే

# యశస్విని రెడ్డి ప్రసంగం

**పాలకుర్తి నవభూమి మార్చి 18** హైదరాబాద్, అసెంబ్లీ: పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అసెంబ్లీలో పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం,పాలకుర్తి మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి మంగళవారం ప్రస్తావించారు.నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం కోసం అధికారులను, మంత్రివర్గాన్ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..పెద్దవంగర మండలం 2016లో ఏర్పడినప్పటి నుంచి అత్యవసరమైన మౌలిక వసతుల కొరత ఎదుర్కొంటోందని,మండల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నిర్మాణానికి సీడీపీ నిధుల ద్వారా రూ.1 కోటి మంజూరైనప్పటికీ,పూర్తికాలేదు నిర్మాణం పూర్తికావాలంటే ఇంకా నిధులు అవసరం ఉందని పనులు నత్తనడకన సాగుతున్నాయని, నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మండలానికి అవసరమైన ఎంపీడీఓ, వ్యవసాయ శాఖ,ఐకేపీ కార్యాలయాలు ఇప్పటివరకు నిర్మించబడలేదు.అధికారులు అద్దె భవనాల్లో పని చేయడం వల్ల ప్రజలకు తగిన సేవలు అందడం లేదు.వీటి నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రసంగం..పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంగా ఉండే పట్టణానికి తగిన మౌలిక సదుపాయాలు కలిగిన బస్టాండ్ అవసరం.ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ప్రాంగణం చిన్నదిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.పాలకుర్తి ఒక ప్రధాన మార్గం గుండా వెళ్లే పట్టణం కావడంతో ఇది ఎంతో మంది ప్రయాణికులకు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**



మేలు చేసే ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు.అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం తక్షణమే నిధులు మంజూరు చేసి, పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.చెన్నూరు రిజర్వాయర్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రసంగం:చెన్నూరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తి అయితే పాలకుర్తి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చు.గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌పై సరైన దృష్టి పెట్టలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు.రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన నిధులు ఇప్పటివరకు పూర్తిగా విడుదల కాలేదు.పనులలో జాప్యం వల్ల రైతులు ప్రతి సంవత్సరం నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు.తక్షణమే మిగిలిన నిధులు విడుదల చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అసెంబ్లీలో గళం విప్పి, తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.బస్టాండ్, రిజర్వాయర్ ప్రాజెక్టులు త్వరగా పూర్తవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని స్పష్టం చేశారు.

## రాజీవ్ యువవికాసంతో

# యువతకు బాసట

- నిరుద్యోగ నిర్మూలనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గొప్ప నిర్ణయం
- యువతకు అండగా చేయూత అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మంథని నియోజకవర్గంలో హర్షం వ్యక్తం చేసిన యువతీ యువకులు
- హర్షం వ్యక్తం చేసిన మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్

**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నూతన పథకం రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు.ఈ సంధర్భంగా మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్ మాట్లాడుతూ.. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుందన్నారు.మూడు లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తుందని,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుంది అని,ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని,బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నది అని తెలిపారు.స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పు కొని తమ కాళ్లపై తాము నిలబడి తమ ఆర్థిక స్థితిగతులను మెరుగు పరుచు కునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలులో భాగంగా మార్చి 17 న దరఖాస్తుల స్వీకరణ ను ప్రారంభించిందని,ఏప్రిల్ 5 వ తేదీ వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తారు అని తెలిపారు. ఆర్థిక సహాయం కోసం బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ యువతీ



యువకులు చేస్తున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 వ తేదీన లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం జరుగుతుంది అని తెలియజేశాడు.ఈ కార్య క్రమాన్ని మంథని నియోజకవర్గ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరు కొంటున్నట్లు మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల సందీప్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.

## చదువుపై పట్టు సాధించేలాకృత్రిమమేధతో మెరుగైన

# విద్యాబోధన అందించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** విద్యార్థులు చదువుపై పట్టు సాధించేలా కృత్రిమ మేధ ద్వారా మెరుగైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉపాధ్యాయులకుసూచించారు. మంగళ వారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు.ఈనెల15న ప్రారంభించిన కృత్రిమ మేధ ద్వారా విద్యా బోధనను ఎఫ్ఎల్ఎన్ ఏఎక్స్ఎల్ ల్యాబ్ను పరిశీలించి, వెనుకంజలో ఉన్న విద్యార్థులు కృత్రిమ మేథ ద్వారా నేర్చుకుంటున్న తీరును పర్యవేక్షించి, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎంత మంది విద్యార్థులకు తరగతులు నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ గదిలో ప్రతికంప్యూటర్తో విద్యార్థుల ఉపయోగార్థం (శబ్దగ్రాహక పరికరం)ఇయర్ ఫోన్స్ ఖచ్చితంగా ఉండాలనిఆదేశించారు.విద్యలో వెనుకంజలో ఉన్న 3వ తరగతి నుంచి 5వ తరగతిలో గల విద్యార్థులందరికీ మెరుగైన సాంకేతికబోధనఅందించాలనిసూచించారు. ఈకార్యక్రమంలో జీసీడీఓ గౌసియా బేగం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపేలా

# ఆలింకో పరికరాల పంపిణీ



## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ గ్రహీత గారెపల్లి వాసి



**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి నివాసి సుంకరి శ్రీధర్ అను అతను కొద్ది సంవత్సరాలుగా మహారాష్ట్ర లోని పూనే పట్టణం లో ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రోజున ముంబాయి లో జరిగిన ఓ కార్యక్రమంలో సుంకరి శ్రీధర్ ను ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రకటించి అవార్డు అందజేసారు. ఈ అవార్డు ను ఇండియా మొట్ట మొదటి ఐపీఎస్ అధికారి, పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్.కిరణ్ బేడీ,ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడా కారిణి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ సైన నెహ్వాల్ చేతుల మీదుగా బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు తీసు కున్నారు.సుంకరి శ్రీధర్ ఈ అవార్డు అందుకోవడం పట్ల వారి కుటుంబ సభ్యులు,స్నేహితులు, బంధువులు,తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలి

### మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు





**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామ పంచాయతీ లో గల బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం రోజున డిఆర్డిఓ ఆద్వర్యంలో మండల అధికారులు సందర్శించి, తనిఖీలు నిర్వహించారు.తరగతి గదులను కలియ తిరుగుతూ పర్యవేక్షించారు.కంప్యూటర్ రూం,స్టాక్ రూం,స్టాక్ రిజిస్టర్,వాటర్ ప్లాంట్ పని తీరును,వంట గది శుభ్రత పట్ల,డైనింగ్ హాల్, మూత్ర శాలల పరిశుభ్రత పై,శానిటేషన్ పనుల గురించి ఉపాధ్యాయులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులతో ముఖా ముఖి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాద్యాయులు,అధికారులు భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,పంచాయతీ కార్యదర్శి రాకేష్, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్

## దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 18, నవభూమి:** భారత ప్రభుత్వం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం రెండవ దశ దరఖాస్తు గడువును మార్చి 31, 2025 వరకు పొడిగించినట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.5000 భత్యంతో పాటు ఒకేసారి రూ.6000 మంజూరు అందజేయబడుతుంది. 12 నెలల ఇంటర్న్‌షిప్ కాలంలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వాస్తవ ప్రపంచ అనుభవాన్ని సంపాదించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు. ఇప్పటివరకు 3 లక్షలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు.అర్హతలు: ఈ పథకానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉండకూడదు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా లేదా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. గత ఏడాది కుటుంబ ఆదాయం రూ.8 లక్షల లోపు ఉండాలి.దరఖాస్తు విధానం: ఆసక్తి కలిగిన వారు %జూఎఱత్‌వతీఅంష్ట్రఱజూ.ఎఝ.స్త్రశీజ.ఱఅ% పోర్టల్‌ను సందర్శించి లాగిన్ చేయాలి. తమ ఆసక్తుల ఆధారంగా వివిధ రంగాల్లో గరిష్టంగా 5 ఇంటర్న్‌షిప్‌లను ఎంచుకోవచ్చు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత సమర్పించాలి.సహాయం కోసం: టోల్-ఫ్రీ నంబర్ 1800 11 6090 ద్వారా లేదా %జూఎఱత్‌వతీఅంష్ట్రఱజూ.ఎఝ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా సంప్రదించవచ్చు.యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉజ్వల భవిష్యత్తును సాధించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. అందరం కలిసి ప్రచారం చేసి, యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగం పంచుకుందామని శ్రీమన్నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# రాజుపేట పాఠశాలలో వార్షికోత్సవం

**మంగపేట, మార్చి 18(నవభూమి):**మంగపేట మండలం రాజుపేట లోని పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంను ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ఎర్రం సుమతి విచ్చేసి వారు మాట్లాడుతూ మన పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా మన గ్రామంలో పాఠశాల స్థాపించి 39 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో మాజీ గురువులకి, ఉపాధ్యాయులందరికీ, పూర్వ విద్యార్థులకు,ప్రస్తుత విద్యార్థులకు, గ్రామ పెద్దలకి జడ్పీ రాజపేట పాఠశాల నుండి కృతజ్ఞతలతో అభినందనలు తెలియజేశారు.ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ మన పాఠశాల గతంతో పోల్చుకుంటే చాలా చాలా అభివృద్ధి అయింది కావున దీనికి కృషి చేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకి పూర్వ విద్యార్థులకు, గ్రామ పెద్దలకి జిల్లా అధికారులకు, పేరుపేరునా అందరికీ అభినందనలు తెలియజేశారు.ఇందులో భాగంగా రాబోయే 2025- 2026విద్యా సంవత్సరంలో మన పాఠశాలలో అడ్మిషన్ సంఖ్య 400 పైగా చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు బాలాజీ సమావేశంలో కోరారు .ఈ సంవత్సరం విద్యనుభ్యసించిన పదవ తరగతి 55 మంది విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థుల చే వీడ్కోలు( ఫేర్వెల్) సమావేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు కూడా పంపిణీ చేశారు. ఈనాటి కార్యక్రమంలో విద్యార్థులు అనేక రకాల సంస్కృతి కార్యక్రమాలు,,నాటికలు, డాన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పాఠశాల ఉపాధ్యాయులను,విద్యార్థిని, విద్యార్థులను చాలా సంతోషం కలిగించే విధంగా కృషి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కొత్తపెల్లి పోషన్న, అనుమ పావని నాటికలను డాన్సులు కళావేదిగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాప్ పాయం వీరనారాయణ, శనిగరపుజమున, మద్దెల నాగమణి, డోకుపర్తి ప్రవీణ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, కారం గణేష్, శివ నాగేంద్ర ప్రసాద్, అనుమ పావని, వీ రాజ్యలక్ష్మి, బరిగెల రాజయ్య, కొత్తపల్లి పోషణ, గుండారపు శ్రీనివాస్, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, చీపు రామారావు, అల్లం శ్రీనివాస్, పిడి మేడం గారు వజ సుజాత, రాస మల్ల సురేందర్, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## రాజీవ్ యువవికాసం పథకాన్ని

# పారదర్శకంగా అమలు చేయాలి

- ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ మంగపేట మండలం అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ
- అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలి
- రేషన్ కార్డు ప్రామాణికాన్ని తొలగించాలి

**మంగపేట, మార్చి 18(నవభూమి) :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నియోజకవర్గంలో అధికారులు పారదర్శకంగా అమలు చేయా లని,ఆదివాసీ ప్రజా సంఘాలు జేఏసీ అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలన్నారు.నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలని,అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ది దారులను ఎంపిక చేపట్టలన్నారు. మరో వైపు ఈ పథకానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటే వృత్తి నైపుణ్యం, స్టడీ సర్టిఫికెట్లుతోపాటు రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని, నేటి ప్రజా ప్రభుత్వ పాలన పదిహేను నెలలు గడుస్తున్నా కనీసం గ్రామాలలో ఒక్క కుటుంబాని కి ఆహా ర భద్రత కార్డులు జారీ కాలేదన్నారు. పాలకుల మాటలు హామీలకే పరిమితం అయ్యాయని ఆరోపిం చారు. దీనితో పథకానికి ధరఖాస్తు చేసుకొనే యువత రేషన్ కార్డు లులేకపోవడంతో పెద్ద ఎత్తున నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు.నిరుద్యోగ యువత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు స్వీకరణలో రేషన్ కార్డు ప్రామాణిక కాలాన్ని తొలగించి, మరెదైన గుర్తింపును జోడించాలాని ఆయన ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కాటారం తహసీల్దార్ నాగరాజు







**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో గల మహాత్మా జ్యోతి బా పూలే సంక్షేమ గురుకుల పాఠశాలను మంగళవారం రోజున కాటారం తహసీల్దార్ నాగరాజు రెవిన్యూ సిబ్బంది తో కలిసి సందర్శించి,తనిఖీలు నిర్వహించారు. తరగతి గదులను కలియ తిరుగుతూ పర్య వేక్షించారు.కంప్యూటర్ రూం,స్టాక్ రూం,స్టాక్ రిజిస్టర్,వాటర్ ప్లాంట్ పని తీరును,వంట గది శుభ్రత పట్ల,డైనింగ్ హాల్,మూత్ర శాలల పరిశుభ్రత పై,శానిటేషన్ పనుల గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులతో ముఖాముఖి అడిగి తెలుసు కున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు,అధికారులు భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు,రెవిన్యూ ఇన్ స్పెక్టర్,రెవిన్యూ సిబ్బంది , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహాముత్తారం మార్చి18 నవభూమి:** మహాముత్తారం మండలం వజినపల్లి గ్రామానికి చెందిన తోటపెల్లి రాజేందర్ క్యాన్సర్ వ్యాధితో కొన్నాళ్లు బాధపడుతూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అనంతరం వావిళ్ళ నరేష్ ఆధ్వర్యంలో రెండు రైసు బ్యాగులు 50 కిలోలు, ఒక ఆయిల్ డబ్బ15 లీటర్లు అందించారు. అతని స్నేహితులంతా కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అతని స్నేహితులు మాట్లాడుతూ... రాజేందర్ కుటుంబం నిరుపేద కుటుంబమని రెక్కాడితే డొక్కాడని పరిస్థితితని చేతికి అందివచ్చిన కొడుకు చనిపోవడంతో కుటుంబం చాలా బాధపడుతుందన్నారు. రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపెల్లి నాగరాజు, పంగ సంపత్, కోడూరి సతీష్, ఆకుదరి రఘుపతి, బిరెల్లి శాంతి, చంద్రగిరి రమాకాంత్, అనపర్తి రాకేష్, పాగే మనోజు, అజ్మీరా నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపేలా

# ఆలింకో పరికరాల పంపిణీ

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో







**మహబూబాబాద్ టౌన్ మార్చి 18, నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖ, ఆలింకో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేసే ఆలింకో కంపెనీ, దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేస్తూ, దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా, పంపిణీని ప్రోత్సహిస్తుంది. దివ్యాంగులకు సాధ్యమైనంత వరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తోంది.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం ఆలింకో స్క్రీనింగ్ క్యాంపు తేదీ 24-08-2024న నిర్వహించబడింది. ఈ క్యాంపులో మొత్తం 115 సీడబ్ల్యూఎస్ఎన్ (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు) హాజరు కాగా, అందులో 94 సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపికయ్యారు. ఈ ఎంపికైన 94 మంది సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు వివిధ మండలాల నుండి మొత్తం 202 పరికరాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా అందుబాటులోకి వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసిన ఉపకరణాలను పరిశీలిస్తూ, వారితో పాటు తల్లిదండ్రులతో మాట్లాడి, వారిలో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేశారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో, అంకితభావంతో పనిచేయాలని ఐఈఆర్పీలను (ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్) ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే, దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పీలను, స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు.జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగించుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఐఆర్పీల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ రోజు పంపిణీ చేసిన ఉపకరణాలు విలువైనవని, వాటిని ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి, ఆ బాధ్యతను ఐఆర్పీలు తీసుకోవాలని కోరారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిని పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టైపెండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా తమ విద్యా సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, ఆలింకో ఇన్‌చార్జి సురేష్, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

◆ మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు



**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,దళిత సంఘాల నాయకులు,యువకుల ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడంతో బాణాసంచా కాల్చి,స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ రాజీవ్ యువ వికాసం పథకంతో చాలా మంది యువకులు లబ్ది పొందుతారని,చాలా మందికి ఈ పథకం ఉపయోగ పడుతుందని,ఈ పథకం ద్వారా యువతకు బాసటగా ఉంటుందని ఇలాంటి మంచి పథకాన్ని మంథని నియోజక వర్గం లోని యువకు లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,చీమల వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి మార్చి 18 (నవ భూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ రవి సోదరుడు బాధ వెంకన్న ఇటీవల మరణించగా, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీమంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్







**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మంగళవారం రోజున కాటారం తహసీల్దార్ నాగరాజు తన సిబ్బంది తో కలిసి సందర్శించి పరీక్షా కేంద్రాల నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సెంటర్ నెంబర్ 08010), ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (సెంటర్ నెంబర్ 08011),ఆదర్శ విద్యాలయం (సెంటర్ నెంబర్ 08012) లలో ఈ నెల 21 నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాల గురించి ఆరా తీశారు.విద్యార్థులు పరీక్షా వ్రాయడానికి బిల్డింగ్ సదుపాయాలు,పరీక్షా హాల్ లో ఫర్నిచర్,త్రాగు నీరు, మూత్ర శాలలు,రూం లలో లైటింగ్,సీసీ కెమెరాల పై నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది,పరీక్ష కేంద్రాల, పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ స్వచ్ఛంద సంస్థ చే ఎగ్జామ్స్ మెటీరియల్ పంపిణి

**మంగపేట, మార్చి 18(నవభూమి):** జడ్పి హెచ్ ఎస్ కమలాపురం పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు హెూప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎగ్జామ్స్ మెటీరియల్ ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హెూప్ సంస్థ అధ్యక్షులు ఖలీద్ మాట్లాడుతూ హెూప్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు అతి వేగంగా బైక్ రైడ్ చేసి ప్రమాదాలకు గురి కావొద్దు అని కోరారు.. ఈ సందర్భంగా హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు బానిసలుగా మారొద్దు అని పిలుపునిచ్చారు. హెూప్ సంస్థ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్, హెూప్ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్హుస్సేన్. ఆర్గనైజయింగ్ సెక్రటరీ సుంకోజు ప్రశాంత్, ఉపాధ్యాయులు ప్రసాద్ సునీత రమేష్ నాగలక్ష్మి నాగమ్మ లావణ్య మౌలాలి హెూప్ సభ్యులు సాయి గణేష్, అసిఫ్ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




### జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో వార్షికోత్సవం,పదవ తరగతి

# విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు





**మహబూబాబాద్ టౌన్ మార్చి 18, నవభూమి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) కంబాలపల్లిలో మంగళవారం వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం వైభవంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాల జిల్లాలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందని ప్రశంసించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే వివిధ పోటీలలో ఈ పాఠశాల విద్యార్థులు నిలకడగా బహుమతులు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాక, వివిధ సబ్జెక్టులలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లలో కూడా వారు ఉత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారని అన్నారు. బోర్డు పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా సమర్థవంతంగా పరీక్షలు రాయాలని, అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకురావాలని కోరారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో సింగిల్ డిజిట్ ర్యాంకుకు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం వల్ల వారి పురోగతిలో మంచి ఫలితాలు కనిపిస్తాయని, ఉపాధ్యాయులందరి కృషి వల్ల ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు రవీందర్ రెడ్డి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, ఏ. వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాస్, పి. వీరయ్య, ఉపాధ్యాయులు ఎస్. విష్ణువర్ధన్, ఆర్. శ్రీధర్ రెడ్డి, జి. ఉప్పలయ్య, సోహెన్ బీ, కె. శ్రీనివాస రావు, తిరుపతి, సతీష్ కుమార్, శిభారాణి, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, ఎం. వెంకటేశ్వర్లు, యుగేందర్, కవితలు పాల్గొన్నారు.

### బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం

# బాధిత కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ





**మలహర్రావు/మహాముత్తారం మార్చి18 నవభూమి:** మలహార్రావు మండల కొండంపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వేమునూరి సతీష్ రెడ్డి మంథనిలోని బారతీయ జనతా పార్టీ ఆఫీసులో మలహర్ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. అనంతరం వేమూనూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టిలో చేరడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మలహర్రావు మండలంలో చంద్రుపట్ల సునీల్ రెడ్డి మరియు చల్లా నారాయణ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఎడ్లపల్లి మాజీ సర్పంచ్ యాదగిరిరావు తల్లి మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గంగాధరి సమ్మయ్య, కౌన్సిల్ మెంబర్ బొమ్మేన భాస్కర్ రెడ్డి, బండం మళ్ళా రెడ్డి, తల్లా రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని జిల్లా షెడ్యూల్డుకులాల సేవా అభివృద్ధి కార్య నిర్వాహక సంచాలకులు ఎస్.మాధవిలత తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈపథకం క్రింద ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించిందన్నారుకావున అర్హత ఆసక్తి కల వారు ఓబిఏంఏంఎస్ ఆన్ లైన్ పోర్టల్ హెచ్టిటిపిఎస్/టీజీఓబిఏంఏంఎస్ఎన్ఈసీ జీజీ.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చున్నారు. అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరముల కొరకు హెచ్టిటి పిఎస్బీ//టీజీఓబిఏంఏంఎస్ఎన్ ఈ. సీజీజీ. గౌట్.ఇన్ వెబ్ సైటు నందు పొందుపరచ బడినవని తెలిపారు.ఈనమోదు ప్రక్రియ ఈనెల17నుంచి ఏప్రియల్ 05వతేది వరకు అందుబాటులో వుంటుంధని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఎస్సీ కార్పొరేషన్, జనగామ రూమ్ నంబర్ ఎఫ్ 25, కలెక్టరేట్ కార్యాలయం నందు సంప్రదించగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం, కార్యనిర్వాహక సంచాలకులు,ఎస్.మాధవీలత తెలిపారు.


## ఆర్థిక సహాయం అందజేసిన ఆర్ఎంపి మంద జనార్ధన్



**మహాముత్తారం మార్చి17 నవభూమి:** మహాముత్తారం మండలం స్తంభంపల్లి పిపి గ్రామానికి చెందిన బౌతురాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదిన కార్యక్రమంలో పోలారం ఆర్.ఎం.పి మంద జనార్ధన్ పాల్గొని వారి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు తదితర యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 18, నవ భూమి:** జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), సహాయ ప్రాజెక్టు అధికారులు (ఏపీఓలు)తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనులను వేగంగా చేపట్టి, కూలీలు వంద శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి 31 లోపు కాలువల పూడికతీత, చెక్ డ్యామ్ నిర్మాణం, ఇంకుడు గుంతలు తదితర అన్ని పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీఓలు, ఏపీఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన సాయిప్రియ



**రాయపర్తి మార్చి 18( నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి గ్రామంలో అనాతి కాలంలో నే తల్లిదండ్రులు మృతి. దయార్థులు ఆదుకోవాలని వేడుకుంటున్నా చిన్నారి సాయిప్రియ రాయపర్తి మండల కేంద్రములోని కొత్త రాయపర్తి కాలానికి చెందిన బొమ్మేర సతీష్ ఇటీవల కాలంలో ఆక్సిడెంట్ లో మరణించిగా అతని భార్య అక్షిత ఏడు సంత్సరాల క్రితం సాయిాప్రియ పసితనం లోనే మరణించిడం జరిగింది తల్లీదండ్రులను కోల్పోయి అనాధగా మారిన నీరుపేద సాయిప్రియ కీ అండగా నిలిచి మీకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించగలరు ఫోన్ పే నంబర్ 9502776908 బొమ్మర శంకర్.

### రాయపర్తి మండలంలోని పలు గ్రామాల బాధితులను

# పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**రాయపర్తి మార్చి 18( నవభూమి):** రాయపర్తి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలో పలు గ్రామాలను సందర్శించి, అనారోగ్యం, మరణాలు మరియు కుటుంబ కలహాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్ గారి సతీమణి ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..మైలారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గాడిపెల్లి సారయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు..అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంకన్న గారు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు..పెరికెడు గ్రామంలో రాజ్ మహ్మద్ గారి తల్లి మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, మద్దతుగా నిలిచారు..రాయపర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో బొమ్మల సతీష్ మరణించగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు..పత్రికా మిత్రుడు లక్ష్మణ్, మల్లేష్ అన్న గారు ఐత వెంకన్న గారు మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఎలాంటి సహాయం అవసరమైనా అందిస్తామని హామీ ఇచ్చారు..కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మన నారాయణ గారి సతీమణి మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..కొలనపల్లి గ్రామంలో సీనియర్ మహిళా కార్యకర్త వంగాల మారమ్మ గారు అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు బీతదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి సేవలను ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యువజన సంఘ నాయకులు గ్రామ పెద్దల బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

### ◆ పాలకుర్తి ఎంఇఓ, వావిలాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య

**పాలకుర్తి నవభూమి మార్చి 18** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులు ఆటపాటలతో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికి పదవ తరగతి పరీక్షలో మంచి ఫలితాలతో సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట రాజయ్య ,వావిలాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులు పాఠశాల స్థాయిలో కొన్ని తెలిసి తెలవని పనులు చేసినప్పటికీ ఉన్నత చదువులకు కళాశాల స్థాయికి వెళ్లినప్పుడు ఎంతో క్రమశిక్షణగా తెలివిగా సమాజం పట్ల మంచి విజ్ఞత కలిగి ఉండాలని కోరారు. పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగం సాధించడానికి ఇది ప్రారంభ పరీక్షగా ఉపయోగపడుతుందని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట రాజయ్య మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలంటే యోగ, ధ్యానం, క్రమశిక్షణ పాటిస్తూ చదువుపై ఏకాగ్రత ఉంచినట్లయితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అని చెప్పారు. ఇంగ్లీషు పై మంచి పట్టు ఉన్నట్టయితే అంతర్జాతీయ స్థాయి పరీక్షలలో కూడా అవలీలగా విజయం సాధించవచ్చు అన్నారు. వావిలాల గ్రామ వాస్తవ్యులు మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు ,పెన్నులు, సామాగ్రి అందించి ఉత్తమ ఫలితాలు సాధించినట్లయితే గ్రామానికి,మండలానికి, జిల్లాకే మంచి పేరు తెస్తారని ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో మంచి ఫలితాలను సాధించే విధంగా కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల విద్యావరణల కేంద్రం సిబ్బంది ,వర ప్రసాద్, సోమని నాయక్, నీలకంఠం, కొండయ్య, జసితారాణి,జ్ఞాన కుమారి కవిత రెడ్డి, సుగుణ దేవి ,బాలాజీ, మంజుల ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నవభూమి పత్రికలో వచ్చిన వార్తకు స్పందన


ప్రమాదకరంగా మారిన ఎండిన చెట్టు
తక్షణమే తొలగించాలని ప్రయాణికుల విజ్ఞప్తి
మహాముత్తారం ఫిబ్రవరి12 నవభూమి: మహాముత్తారం మండలంలోని కొర్లకుంట దొబ్బలపాడు గ్రామాల మధ్య మెయిన్ రోడ్డు పక్కన మూల మలుపు వద్ద ఎండిన చెట్టు ప్రమాదకరంగా మారింది. కాటారం టు మేడారం హైవే రహదారిపై ఉన్న ఈ ప్రాను ప్రయాణికులకు భయాందోళనను కలిగిస్తుంది. ఎప్పుడు రాలి ఎవరి మీద పడుతుందోనని ప్రయాణికులు భయపడుతున్నారు. తక్షణమే గ్రామపంచాయతీ అధికారి లేదా మండల ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పక్కన ఎండిన చెట్టును తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



**మహాముత్తారం మార్చి18 నవభూమి:** మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామ శివారులోని మెయిన్ రోడ్డు మూలమలుపు వద్ద ఎండిన చెట్టు ప్రమాదకరం అనే వార్తను ఇదివరకే నవభూమి పత్రికలో ప్రచురించగా అధికారులు స్పందించారు. కొర్లకుంట పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది సోమవారం రోజున ఎండిన చెట్టును తొలగించారు. కాటారం, మేడారం హైవే రోడ్డు కావడం ద్వారా నిత్యం వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. ప్రయాణికులు ఆ ప్రదేశానికి వచ్చేసరికి భయంధోళన చెందేవారు, ఇప్పుడు రోడ్డు పక్కన కొమ్మలు ఊగలడబడే ఎండిన చెట్టును తొలగించడంతో ప్రయాణికులు ఊపిరి పిలుచుకుని అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అలీంకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న (66) మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉప కరణాలను కలెక్టర్ అందజేశారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు,గురువులు వారిని ఆదర్శంగాతీర్చిదిద్ది, ప్రోత్సహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రజా సేవకుడు మంద జనార్ధన్ ఆర్ఎంపి









**మహాముత్తారం మార్చి18 నవభూమి:** మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన డాక్టర్ మంద జనార్ధన్ ఆర్ఎంపి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థిక సహాయం అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. ఇటీవల పోలారం గ్రామంలో తాళ్ళపెల్లి సారయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు, అదేవిధంగా పోలారం గ్రామంలో పారీపెల్లి సమ్మక్క కుటుంబం, ఉట్లపల్లి గ్రామంలో బీసుల శివ,పిట్టల ప్రమీల కుటుంబలాను పరామర్శించి 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు. అదేవిధంగా స్తంభంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బౌతు రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి సహృదయంతో 2000 రూపాయిల ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సహాయ సహకారాలు పొందిన బాధిత కుటుంబాలు జనార్ధనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లు అప్పగింత

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 5 మొబైల్‌లను బాధితులకు అప్పగించిన పోలీసులు



**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాటారం మండలం ఇబ్రహీంపల్లె గ్రామానికి చెందిన తాల్లపల్లి బాపు, రుద్రారం గ్రామానికి చెందిన దుర్గం రాజు కుమార్, కాటారం గ్రామానికి చెందిన పశుల స్వాతి, కాటారం గ్రామానికి చెందిన కొమ్ము సురేష్, మొలుగుపెల్లి గ్రామానికి చెందిన అయిత లక్ష్మణ్ ఫోన్లు గత కొద్ది రోజుల క్రితం పోగొట్టు కోగా వీరంతా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.వారు ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీసులు అనతి కాలం లోనే మొబైల్ ఫోన్లు వెతికి పట్టుకొని ఐదుగురు బాధితులకు మంగళ వారం రోజున అప్పగించినట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు.పోయిన సెల్ ఫోన్లను అనతి కాలంలోనే తిరిగి అప్పగించడంలో కాటారం ట్రైనింగ్ ఎస్ఐ గీత,కానిస్టేబుల్ గణేష్ లు ప్రత్యేక చొరవ చూపి,మొబైల్స్ పట్టుకోవడంలో చురుకైన పాత్రను పోషించారు.కాటారం పోలీసులు త్వరిత గతిన బాధితులకు సేవలు అందించడంలో చూపెడుతున్న చొరవను మండల ప్రజలు, వ్యాపారస్తులు కాటారం పోలీస్ లను అభినందించారు.

# జాతీయ రహదారిపై లీకేజీలు - పట్టించుకోని సంబంధిత అధికారులు

**కాటారం,మార్చి 18 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో జాతీయ రహదారి పై నీటి లీకేజీల ప్రదేశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వివరాల్లోకి వెళితే కాటారం నుండి భూపాలపల్లి మార్గంలో అపోలో ఫార్మసీ కి సమీపంలో రహదారి పై,అలాగే కాటారం నుండి మహాదేవపూర్ మార్గం లో ఏంఆర్ఎఫ్ షో రూం కు 20 మీటర్ల దూరంలో జాతీయ రహదారి పై,అలాగే గారెపల్లి చౌరస్తా అంబేద్కర్ కూడలి కి సమీపంలో స్వీట్ హౌస్ ముందు గత కొద్ది నెలలుగా వాటర్ జాతీయ రహదారి పై లీకేజీ అవుతూనే ఉంది.కానీ ఇప్పటి వరకు సంబంధించిన శాఖ అధికారులు స్పందించక పోవడం గమనార్హం.స్థానికులు కొందరూ రహదారి పై బాటసారులు పడే బాధ చూడలేక వాటర్ ను డ్రెయినేజీ లోకి వెళ్ళే విధంగా కాలువ ద్వారా నీటిని మళ్లించినారు.ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి జాతీయ రహదారి పై నీరు లీకేజీ కాకుండా చూడాలని స్థానికులు,ప్రయాణికులు,వ్యాపారస్తులు కోరుతున్నారు.





# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సీఐ

**పాలకుర్తి నవభూమి మార్చి 18** జిల్లాలోని దేవరుప్పుల మండల కేంద్రంలోన జనగాం నుండి సూర్యాపేట హైవేపై ప్రమాదాలను నివారించేందుకు దేవరుప్పుల మండలం ధారావత్ తండాలో ట్రాఫిక్ సంకేతాల బోర్డులను సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..దేవరుప్పుల పాలకుర్తి, కొడకండ్ల, మండలాల్లో తొమ్మిది చోట్ల ట్రాఫిక్ సంకేతాల బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. ఎస్సై సృజన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వానికి హద్దులు లేవు

**మంగపేట, మార్చి 18(నవభూమి):**మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన ఏడునూతుల ఈశ్వర్ శర్మ శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ స్థాపించి ఎంతోమందికి సేవలు అందించారు.. తన పరిసర ప్రాంత ప్రజలకే కాకుండా ఎక్కడ సమస్య ఉన్న ఎవరు ఆపదలో ఉన్న తమవంతుగా సహాయం చేసి మానవత్వానికి హద్దులు లేవని వెలిగెత్తి చాటుతున్నారు.మనిషిని మనిషిని అనేక విషయాలు సామాజికంగా విడదీసిన వాటన్నిటినీ దాటుకొని మానవత్వం మనిషిని మనిషిని నిత్యం కలుపుతూనే ఉంది, కల్మషం లేని ప్రేమను పరులపై చూపాలని నేర్పిస్తూనే ఉంది తనలో మానవత్వానికి ఎటువంటి హద్దులు లేవని ఈశ్వర్ శర్మ ఓ సహాయం అందించడం ద్వారా నిరూపించారు అది కాట్రపల్లి గ్రామం శాయంపేట మండలం, భూపాల్ పల్లి జిల్లాకు చెందిన గడ్డం సుదర్శన్ ఇటీవల మరణించగా అతని కుటుంబం కడుపేదరికం లో ఉన్న సంగతి తెలుసుకొని వారికి ట్రస్టు పరంగా సహాయం అందించడానికి ముందడుగు వేసి 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు వారి కుటుంబానికి సహాయంగా పంపించి సహాయానికి సరిహద్దులు లేవని నిరూపించారు, శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ శర్మ సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు..



## బీసీల మనసులో చిరస్థాయిలో నిలచిన సిఎం

- తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం
- రాష్ట్రఅధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** బీసీల మనసులో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిర స్థాయిలో నిలచి పొయినారని బీసీబహుజనసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు,ప్రతాపగిరి.విజయ్కుమార్ కొనియాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసిలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లను కల్పించటం కోరకు శాసన సభలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర%శీ%లోని బిసి సంఘాలు బిసి ఉప కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.భారతదేశానికి స్వాతంతంత్రం వచ్చిన నాటినుంచి నేటివరకు విద్యా,ఉద్యోగం, ఉపాధి,ఆర్థిక, రాజకీయ, అనేక రంగాలలో వెనకబడియున్న బీసీ,ఎంబీసీ సంచార జాతులలో ఉన్నటువంటి బిసి కులాలను గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ఈయొక్క కూలాల అభివృద్ధి కోరకు కృషి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమించి రాష్టాన్ని సాధించికున్న బిసిలకు వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లగా ముఖ్యంగా బిసిలకు చట్ట సభలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బీసీల రిజర్వేషన్స్ కల్పించాలని కోరామన్నారు. తెలంగాణ రాష్టంలో 2011 సంవత్సరంలో సకలజనుల సర్వేచేసారనిఅప్పటిప్రభుత్వం బీసీల జనాభా రాష్టంలో51నుండి56శాతం వరకు ఉంటారని చెప్పారన్నారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడక ముందు శాసన సభ ఎన్నికలలో బిసిలకు42శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చిందని తెలిపారు. దానిలో భాగంగా రాష్టంలో బిసి కులగణన చేపడుతున్నామని చెప్పి గత సంవత్సరం 6నవంబర్2024న ప్రారంభించి 25డిసెంబర్2024న సర్వే పూర్తి చేయటం జరిగినదన్నారు.ఆతరువాత బీసీల జనాభా శాతం ఎంతో ప్రకటించకుండా స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్దామని కొన్ని సందర్భాలలో ప్రభుత్వం చెప్పడం జరిగిందనీ తెలిపారు ఈసందర్భంగా బీసీసంఘాలు బిసిఉపకుల సంఘాలు బిసిజనాభా ఎంతో ప్రకటించిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వ హించాలని డిమాండ్ చేయటం జరిగిందనీ తెలిపారు.ఆక్రమంలో ప్రస్తుత ప్రభుత్వం దిగివచ్చి జనగనణలోకులగణనచేసికులాల వారిగా లెక్కలుప్రకటించటంకొరకు4ఫిబ్రవరి 2025న కేబినెట్ ఆమోదంతో 6ఫిబ్రవరి 2025న కులగణనపై తీర్మానం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం మొత్తం జనగణనలో బిసి కులగణన చేపట్టడం బిసి కుటుంబాలు గ్రామీణ ప్రాంతాలుగా నగర ప్రాంతాల వారిగా ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం రాష్టంలో అధిక జనాభా కలిగి 51 శాతం నుండి 56 శాతం ఉండే బిసిలను 46 శాత%శీ%గా ఉన్నారని చెప్పి అలాగే ముస్లిం మైనారిటీలను 10శాతం చూపించి మొత్తం కలిపి 56 శాతంగా ఉన్నారని ప్రకటించటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న బిసిల లెక్కలు తప్పుడు లెక్కలుగానే బిసిసంఘాలు బిసి ఉప కుల సంఘాలు భావిస్తున్నాయని తెలిపారు.పైగా బీసీలను జనాభా తక్కువ శాతంగా చూపించారని గగ్గోలు పెడుతుంటే దానిని వదిలేసి పక్కనపెట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 42శాతం సీట్లు ఇవ్వటానికి కాంగ్రేస్ సిద్ధంగా ఉన్నదన్నారు. నిజంగా ఈ ప్రభుత్వానికి బిసిలపై చిత్తశుద్ధి ఉంటే సర్వేలో లెక్కలలో రాని కొన్ని లక్షల మందిని గుర్తించి వారి సర్వేను పూర్తి సేకరణ తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తెలిపారు.రాష్టంలోజరిగినసర్వేలో బిసిలకు అన్యాయం జరిగిందని పూర్తిగా చేయలేదని బిసిసంఘాలు బిసిఉపకుల సంఘాలు భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లగా ప్రభుత్వం స్పందించిధని తెలిపారు.

ఫిబ్రవరి16నుండి 28 తేది వరకు సర్వేలో లేనివారితో పాటు రాకుండా ఉన్న వివరాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని రాష్ట్ర మంత్రివర్గం తెలియ జేయడం జరిగిందన్నారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బిసి సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీలు ఎన్నో రోజుల నుండి అడుగుతున్న కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టబద్ధంగా 42 శాతంగా రిజర్వేషన్ను ఈనెలమార్చిలోఅమలుచేస్తామనిప్రభుత్వం తెలియచేసిదన్నారు. స్థానిక సంస్థలలో విద్యాఉద్యోగాలలో కూడా42శాతం రిజర్వేషన్లు శాసనసభలో తీర్మానం చేసిన సందర్భంగా రాష్టంలోని బిసి సంఘాలు బిసి ఉప కుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్త చేస్తూన్నారని తెలిపారు.ఈసందర్భంగా రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియ చేస్తున్నామని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జరిగే ప్రదేశాలలో ఆసమయానికి (144) సెక్షన్ అమలు
- జిల్లాలో మొత్తం(41)పరీక్ష కేంద్రాలఏర్పాటు
- వార్షిక పరీక్షలకు మొత్తం (6238) మంది విద్యార్థుల హాజరు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టు దిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (పింకేశ్ కుమార్) డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి కలెక్టర్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్,డిపార్టు మెంటల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (41) సెంటర్లలో బాలురు (2996), బాలికలు (3242) లతో కలిపి మొత్తం (6238) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున (41) సిట్టింగ్ స్క్వాడ్ లు(41) చీఫ్ సూపరింటెండెంట్లు(41) డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున ఆఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు.మూడు రూట్లలో ముగ్గురురూట్ అధికారులనుకేటాయించా%శీ% అని వెల్లడించారు.పరీక్ష కేంద్రాల్లోపారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యంవంటి అన్నిమౌలికసదుపాయాలను కల్పించాలన్నారు.పోలీస్ ఎస్కార్ట్తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్ హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలాచర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రంలో ప్రాథమికచికిత్స కిట్లు, ఔషధాలు,వేసవిదృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థులగదుల్లోఎలాంటిమెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవా లన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరి చూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండాపకడ్బందీచర్యలుచేపట్టాలన్నారుఅదేవిధంగా పరీక్ష ప్రశ్నపత్రాలను, ఓఎంఆర్ షీట్ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికి 6304062768 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. అలాగే ఈ కంట్రోల్ రూం నంబర్ బ్యానర్ ను ప్రతి పరీక్ష కేంద్రం గేటుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో డీఈఓరమేష్,డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఏసీజీఈ రవికుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, వివిధ శాఖల సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

